RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 239 శనివారం, సెప్టెంబర్ 12, 2026 , పేజీలు - 06 వెల : 3/-

### రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి..

## కేంద్రం ముందుకు రావాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** రీజినల్ రింగ్ రోడ్డు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. డేటా సెంటర్ల కోసం రూ.70 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు. డేటా సెంటర్ల విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్లో గూగుల్ ఇంకుబేషన్ హబ్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే అక్కడకు కంపెనీలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వంలో కొన్ని జిల్లాల్లో ఐటీ టవర్లను నిర్మించి వదిలేశారని చెప్పారు. అవి చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటేనే ఐటీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇచ్చి కంపెనీలను రప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. పెద్దపల్లిలో యాంకర్ పార్టనర్ కోసం వెతుకుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర

## మహిళా అధికారుల ముందు అభ్యంతరకరంగా వ్యవహరించారు:

- శాసనసభ సజావుగా జరగకుండా కేసీఆర్ ఫాంహౌస్‌లోనే కుట్రలు జరిగాయన్న రేవంత్ రెడ్డి
- ప్రజాప్రతినిధులను, పోలీసులను దూషిస్తూ మూడు రోజులు సభను అడ్డుకున్నారని మండిపాటు
- బీఆర్ఎస్ కుట్రలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టారని ప్రశంస



శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు.సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, మహిళా అధికారుల ముందే టీషర్టులు విప్పి అభ్యంతరకరంగా నిరసన తెలపడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిగజారుడుతనానికి నిదర్శనమని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన దళితులు నడిచిన నేలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసి దళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరఫున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్‌కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు.పాలనాపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం వివరించారు. చారిత్రక భవనంలో శాసన మండలిని పునఃప్రారంభించుకోవడమే కాకుండా, అసెంబ్లీలోని సెంట్రల్ హాల్‌ను ప్రారంభించి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల్లోనూ ఈ తెలంగాణ నమూనాను అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఇదే సమయంలో 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే పెద్ద కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేంటి.



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తన భేటీపై సాగుతున్న ప్రచారానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెరదించారు. ముఖ్యమంత్రి, తాను ఎప్పుడూ కలహించుకోవాలని కొందరు కోరుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి, నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రిని, ఉపముఖ్యమంత్రిని కలవడంలో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనుల నిమిత్తం వారిని కలవడం అనివార్యమని, దీనికి రాజకీయ అర్థాలు ఆపాదించవద్దని కోరారు. ముఖ్యమంత్రితో తనకు అభిప్రాయ భేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి సహజమైనవని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పదవి కోసం తాను ముఖ్యమంత్రికి లొంగిపోయినట్లు కొందరు, ఇద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయని మరికొందరు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. "ముఖ్యమంత్రిని కలిస్తే లొంగిపోయినట్లు, కలవకపోతే దూరం పెరిగినట్లు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నేను, సీఎం ఘర్షణ పడాలని కొందరు ఆశిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

## అసెంబ్లీలో న్యాయం జరగట్లేదు..
## అందుకే ఢిల్లీలో ఫిర్యాదు చేశాం



**హైదరాబాద్:** అసెంబ్లీ ముందు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేపై దాడి జరిగిందని ఆరోపిస్తూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 'దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో అసెంబ్లీ గేటు వద్ద రసాభాస జరిగింది. ఈ సంఘటన కౌరవసభను తలపిస్తోంది. మహిళా ఎమ్మెల్యేల జుట్టుపట్టుకుని లాగారు. పురుష ఎమ్మెల్యేలను కిందపడేసి తొక్కేశారు. పోలీసుల గొడవల్లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కింద పడిపోయారు. 30ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న మమ్మల్ని అసెంబ్లీ లోపలికి ఎందుకు అనుమతించలేదు. కనీసం మహిళా ఎమ్మెల్యేలనైనా అనుమతించమని అడిగితే పోలీసులు వినిపించుకోలేదు. ముఖ్యమంత్రే మాపై దాడికి ఆదేశాలు జారీచేశారని నేను నమ్ముతున్నాను' అని సబిత పేర్కొన్నారు.'అసెంబ్లీ సమావేశంలో అయినా మాపై జరిగిన దాడి గురించి చర్చ జరుపుతారనుకున్నాం. సీఎం రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి, డీజీపీ ఈ సంఘటన గురించి మాట్లాడుతారని అనుకున్నాం. కానీ ఎవరూ నోరు మెదపలేదు. మాపై దాడిచేసి, మాపైనే కేసులు పెట్టారు. ఎమ్మెల్యేలు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులు చేశారు. స్పీకర్‌ను మా ఎమ్మెల్సీ ఏమో అన్నారని ఆరోపించారు. కేసీఆర్ ఇంటిపైకి చావుడప్పు కొట్టమని మనుషుల్ని పంపారు. ఇవన్నీ సీఎం డైరెక్షన్‌లోనే నడిచాయి. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడులకు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. మాకు జరిగిన అవమానాన్ని సభలో చెప్పుకునేందుకూ అవకాశమివ్వలేదు. మాకు అసెంబ్లీలో న్యాయం జరగలేదు.. అందుకే ఢిల్లీకి వచ్చాం. ఇది ముఖ్యమంత్రి సిగ్గుపడాల్సిన విషయం' అని సబిత మండిపడ్డారు.వంద రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సబిత అన్నారు.

### సంక్షేమ క్యాలెండర్
## రూపొందించండి




**అమరావతి, సెప్టెంబర్ 11:** వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమ క్యాలెండర్ రూపొందించాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఏయే సంక్షేమ పథకాలు.. ఏయే తేదీల్లో ఇస్తున్నామనే అంశాన్ని తేదీలతో సహా వెల్లడించాలని సూచించారు. సంక్షేమం కింద అందిస్తున్న నగదు సద్వినియోగం చేసుకునే అంశంపై.. లబ్ధిదారుల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని వారికి స్పష్టం చేశారు.కులవృత్తులకు సంబంధించి వాల్యూ అడిషన్ చేసేలా.. కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. చేనేత, చేతి వృత్తుల కేంద్రాలను ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సంక్షేమ పండగలు చేద్దామని వారికి వివరించారు. కాపు కార్పొరేషన్ లోన్‌ల విషయంలో.. ఎక్కడైనా నిధులు ఉండిపోతే వాటిని వెంటనే వాడాలని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నిధులు లేకపోతే తన దృష్టికి తీసుకురండి.. వెంటనే మంజూరు చేస్తానని అన్నారు. ఫ్యామిలీ మ్యాపింగ్ పేరుతో ఇష్టానుసారం పెన్షన్లు, ఇళ్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది కరెక్ట్ కాదు. అని చెప్పారు. పెద్ద బాలకు అధిక ప్రయోజనాలు కల్పించేలా.. పాలసీలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### కేసీఆర్ ప్రజల గురించి ఆలోచిస్తే రేవంత్ రెడ్డి
# భూముల గురించి ఆలోచిస్తున్నాడు



**హైదరాబాద్:** కేసీఆర్ ప్రజల గురించి ఆలోచిస్తే సీఎం రేవంత్ రెడ్డి భూముల గురించి ఆలోచిస్తున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత జాబితా స్కాంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో నేడు 22ఏ భూముల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సీఎం రేవంత్ భూముల చుట్టూ తిరుగుతున్నాడు. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీనివాస్ రెడ్డి పొంగులేటి రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారారని విమర్శించారు.ఒక్క కలం పోటుతో ఊళ్లకు ఊళ్లను 22ఏలో పెట్టిస్తున్నారు. గ్రామాలకు గ్రామాలను 22ఏలో పెట్టడమేంటని ప్రశ్నించారు. భూమి ప్రజల ఆస్తి, వారి హక్కు అనే విషయాన్ని మర్చిపోవదన్నారు. ఈ ప్రభుత్వం భూమిని మార్కెట్ వస్తువులా చూస్తున్నది. నిన్నటి వరకు హైడ్రా, నేడు 22ఏ పేరుతో ప్రజలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వమే ప్రజలకు భరోసా లేకుండా చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇక ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్‌సీయూ భూములను బాంబే స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టి 10 వేలే కోట్ల అప్పు తీసుకొచ్చారు. రేవంత్ ఏం చేసినా దానికి వెనుక భూములను కాజేసే కుట్ర ఉంటుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలే 30 పర్సంటేజ్ ప్రభుత్వం అంటున్నారని గుర్తు చేశారు.మేము సెంటు భూమి కూడా 22ఏ లిస్టులో పెట్టలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే పెట్టిందని మంత్రి పొంగులేటి అంటున్నాడు. కానీ వివిధ జిల్లాల్లో పెద్ద ఎత్తున 22ఏ లిస్టులో పెడుతూ కలెక్టర్లకు లేఖలు రాసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. వారు సీసీఎల్ ఆదేశాలతోనే ఇలా చేశామని చెప్తున్నారు. భూభారతిలో దేవాదాయ, వక్ఫ్ భూములు లేవు. పెట్టాల్సినవి పెట్టకుండా ప్రజల ఆస్తులను పెట్టారని విమర్శించారు.

### యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

**న్యూ ఢిల్లీ :** భారత విద్యావ్యవస్థపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. లక్ష లాది మంది యువత నిజాయతీగా కష్టపడు తున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరు స్తోందని మండిపడ్డారు. వ్యవస్థలోని వైఫల్యా లను ప్రతిరోజూ అనుభవిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల గొంతును వినడం ద్వారానే ఈ వ్యవస్థను బాగు చేయడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్ లీకులు, అధిక ఫీజులు, శిథిలావస్థకు చేరుతున్న మౌలిక సదుపాయాల గురించి శుక్రవారం ఎక్స్? వేదికగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పిం చారు."భారత విద్యా వ్యవస్థ ఏ తరాన్ని అయితే ఉన్నత స్థాయికి తీసుకురావాలో అనుకుంటుందో, అదే తరాన్ని విఫలం చేస్తోంది. అయితే, ప్రతిరోజూ దాని వైఫల్యాలను అనుభవిస్తున్న వారి మాట లు వినడం వల్లే ఆ సమస్యను సరిద్దిదడం సాధ్యమవుతుంది.కోల్పోయారు? విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు, మీ అనుభవాలను నాతో పంచుకోండి."

## తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు'
### అన్నట్లుగా రేవంత్, పొంగులేటి వ్యవహారం



**హైదరాబాద్:** 'తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు' అన్నట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 'కొండల్, తొండల్, అనకొండల్' అన్నట్లుగా కొండల్‌రెడ్డి, తొండల్‌రెడ్డి రాష్ట్రంపై విరుచుకుపడి దోచేస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలది అంతులేని దోపిడీ అని, అన్నదమ్ములది దారుణమైన భూబాగోతమని ఆరోపించారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, భూముల పరిస్థితిపై అనేక అనుమానాలు ఉండేవని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ పాలనలో ఆరు నెలల్లోనే కరెంటు, మంచి నీటి సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. రియల్ ఎస్టేట్‌కు ఊతమిచ్చేలా కేసీఆర్ ఒకే రోజు పలు జీవోలు ఇచ్చారని తెలిపారు.ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు, బాసర నుంచి భద్రాచలం వరకు వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందించారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో రూ.5 లక్షలుగా ఉన్న ఎకరం భూమి విలువ రూ.50 లక్షలకు పెరిగిందన్నారు. దీంతో భూమిని నమ్ముకుంటే నష్టం జరగదనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని, ఆ నమ్మకంతోనే ప్రజలు కొంత భూమిని కొనుగోలు చేసేవారని తెలిపారు.

శనివారం, సెప్టెంబర్ 12, 2026
తెలంగాణ దైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక



# డీజిల్ లేక మొరాయించిన ఆర్టీసీ బస్సు




**వికారాబాద్, సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్ )** డీజిల్ లేక అంతగిరి గుట్టపై మొరాయించిన తాండూర్ ఆర్టీసీ బస్సు, గంటపాటు వేచి చూసిన ప్రయాణికులు, ?వికారాబాద్ జిల్లాలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. తాండూర్ నుండి ప్రయాణికులతో బయలుదేరిన ఆర్టీసీ బస్సు సరైన సమయంలో డీజిల్ పోయకపోవడం వల్ల మార్గమధ్యలో హ్యాండ్ ఇచ్చింది. ?అంతగిరి గుట్ట ఎక్కుతున్న సమయంలో బస్సులో ఇంధనం అయిపోవడంతో వాహనం ఒక్కసారిగా మొరాయించింది. చుట్టూ జనావా సాలు లేని గుట్ట ప్రాంతం కావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఎండలో, కనీస వసతులు లేని చోట గంట పాటు బిక్కుబి క్కుమంటూ గడపాల్సి వచ్చింది. ప్రత్యామ్నాయ బస్సు వచ్చే వరకు ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికుల తీవ్ర ఆరోపణలు చేసిన ప్రయాణికులు, ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్టీసీ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ముమ్మాటికీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. బస్సు డిపో నుండి బయలుదేరే ముందే డీజిల్ ఉందా లేదా అని చెక్ చేయాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని ప్రశ్నించారు. ప్రయాణికుల ప్రాణాలంటే ప్రభుత్వానికి అంత చులకనా అని నిలదీశారు. ప్రభుత్వం ఆర్టీసీని కాపాడు తున్నామని, ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తున్నామని గొప్పలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని ఆరోపించారు. కనీసం బస్సుకు సరిపడా డీజిల్ కొట్టించలేని స్థితిలో డిపో అధికారులు ఉండటం సిగ్గుచేటు అని విమర్శించారు. అత్యవసర పనుల మీద వెళుంటే ఇలాంటి నరకం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రోడ్డుపై గంటల తరబడి నిలబడాల్సి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హామీలు అమలు చేయమంటే అరెస్టులా

- ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులపై టైగర్ కృష్ణయ్య తీవ్ర ఆగ్రహం..

**?వికారాబాద్, సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్** ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులపై ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంబించడం సిగ్గుచేటని బీఆర్ టియు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య మండిపడ్డారు. హామీల అమలును ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనకు నిదర్శనమని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. కార్మికులను, ఉద్యోగులను మోసం చేస్తూ వారితో పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో కార్మిక లోకం తగిన గుణపాఠం చెబుతుందని, రాబోవు ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని శంకరగిరి మన్యలాకు పంపుతామని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ సందర్భంగా వికారాబాద్‌లో ఆశా వర్కర్లు ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కోటి ఆశలు కల్పించి, అధికారంలోకి రాగానే మా బతుకులను రోడ్డున పడేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే మాపై అక్రమ కేసులు పెట్టి, రాత్రికి రాత్రే ఇళ్ల నుంచి ఈడ్చుకెళ్లి పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం ఎంతవరకు సమంజసం అని మండి పడ్డారు. రేవంత్ రెడ్డి. మేం ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సేవలంది స్తున్నాం. కానీ మా హక్కులను అడిగితే అణచివేయాలని చూస్తే చూస్తూ ఊరుకోం. మా కష్టాన్ని దోచుకుంటూ మమ్మల్ని రోడ్డుపాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో మా సత్తా ఏంటో స్పష్టంగా చూపిస్తాం. అరెస్టులతో మా గొంతును ఆపలేరు. మా డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం." అంటూ ఆశా వర్కర్లు ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ పోరాటంలో ఆశా వర్కర్ల కు పూర్తి మద్దతుగా నిలుస్తామని, కార్మికుల హక్కుల సాధన కోసం చివరి వరకు పోరాడుతామని టైగర్ కృష్ణయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల నాయకులు ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల మహాసభను జయప్రదం చేయాలి

- మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు జుర్కి వెంకట్



**నవాబుపేట, సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్ )** మహబూబ్‌నగర్ జిల్లా జర్నలిస్టుల 3వ మహాసభను విజయవంతం చేయాలని మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు జుర్కి వెంకట్ రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తి భద్రత కోసం ప్రతి జర్నలిస్టు ఐక్యంగా మండలగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్లను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం కోసం నిరంతరం పోరాడాల్సిన బాధ్యత సంఘంపై ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమిస్తేనే హక్కులను సాధించుకోగలమని వెంకట్ రాములు స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం మరింత బలమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ – 143 ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టుల 3వ మహాసభ ఆదివారం ఉదయం 10:00 గంటలకు జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. మండలంలోని జర్నలిస్టులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ఈ మహాసభను విజయవంతం చేసి మన ఐక్యతను చాటాలని వెంకట్ రాములు

# వృద్ధుడిపై కానిస్టేబుల్ పైశాచిక దాడి

- న్యాయం చేయాలని ఉన్నతాధికారులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు

**వికారాబాద్, సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్ )** రక్షించాల్సిన పోలీసులే రక్షకులుగా కాకుండా రాక్షసులుగా మారుతున్నారనడానికి వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటనే నిదర్శనం. ఇంటి ముందు సైకిల్ పెట్టారన్న చిన్న కారణంతో ఓ వృద్ధుడిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ అత్యంత అమానుషంగా దాడి చేశాడు. ప్రైవేట్ పార్ట్స్ దగ్గర కమిలిపోయేలా కొట్టడంతో బాధితుడు తీవ్ర నొప్పితో విలవిలలాడుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి బాధితుడు మరియు స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ ప్రాంతానికి చెందిన అనంతయ్య అనే వృద్ధుడు ఎప్పుడూ మాదిరిగానే తన ఇంటి ముందు సైకిల్ నిలిపాడు. అయితే, అక్కడే ఉన్న స్థానిక కానిస్టేబుల్ గణేష్ తల్లి వచ్చి ఆ సైకిల్ ను అక్కడి నుంచి వెంటనే తీసివేయాలని అనంతయ్యతో గొడవకు దిగింది. ఈ చిన్న విషయమై మాటామాటా పెరగడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం తీవ్రరూపం దాల్చింది. దీంతో కోపంతో ఊగిపోయిన ఆ మహిళ, వెంటనే తన కొడుకైన కానిస్టేబుల్ గణేష్‌కు ఫోన్ చేసి అనంతయ్య తనతో గొడవ పడ్డాడని ఫిర్యాదు చేసింది. తల్లి చెప్పిన మాటలతో విచక్షణ కోల్పోయిన గణేష్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో తన విధులు ముగించుకుని నేరుగా ఇంటికి చేరుకున్నాడు. డ్యూటీ యూనిఫామ్ లేదా అధికార దర్పనాన్ని అడ్డుపెట్టుకుని, ఏమాత్రం మానవత్వం లేకుండా వృద్ధుడు అనంతయ్యపై రెచ్చిపోయాడు. అత్యంత పాశవికంగా దాడి చేస్తూ, ఏకంగా వృద్ధుడి ప్రైవేట్ పార్ట్స్ దగ్గర తీవ్రంగా కొట్టడంతో శరీరం కమిలిపోయింది. నిలబడలేని దుస్థితికి చేరుకున్న బాధితుడు అనంతయ్య స్థానిక వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గణేష్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.



**నాకు న్యాయం చేయండి - బాధితుడు అనంతయ్య ఆవేదన**

ఒక పోలీసు ఉద్యోగంలో ఉండి నా వయసును కూడా చూడకుండా నన్ను అంత క్రూరంగా కొట్టడం ఏంట నా ఇంటి ముందు నేను సైకిల్ పెట్టుకుంటే నా ప్రాణాలు తీసేంత పనిచేస్తారా? నాకు న్యాయం జరిగే వరకు పోరాడుతాను" అంటూ బాధితుడు అనంతయ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తనకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాడు.

**పోలీస్ ఉన్నతాధికారులు స్పందించాలి..**

ఒక పోలీస్ కానిస్టేబుల్ అయి ఉండి చట్టాన్ని చేతిలోకి తీసుకుని, సామాన్య వృద్ధుడిపై ఈ స్థాయిలో పైశాచిక దాడికి పాల్పడటం పట్ల సర్వత్రా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు ఎస్పీ గారు వెంటనే స్పందించి, బాధితుడికి అండగా నిలవాలని కోరుతున్నారు. గచ్చిబౌలి పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న నిందితుడు కానిస్టేబుల్ గణేష్‌ను వెంటనే సస్పెండ్ చేసి, కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాఖాపరంగా కఠిన సందేశం ఇవ్వాలని వేడుకుంటున్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

- నవాబ్ పేట ఎస్సై నరేందర్



**నవాబుపేట, సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్ )** : ?యువతను మాదకద్రవ్యాలకు దూరం ఉంచడంతో పాటు, వాటి అక్రమ రవాణా విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టడమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు, శుక్రవారం నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నవాబుపేట ఎస్సై నరేందర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది రుద్ర జాగిలం సహాయంతో మండల కేంద్రంలోని పలు అనుమానిత ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై నరేందర్ మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దు. మాదకద్రవ్యాల నిల్వ, రవాణా, విక్రయాలపై మా నిఘా నిరంతరం కొనసాగుతుంది. ఎక్కడైనా అసాధారణ కార్యకలాపాలు లేదా మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్ఐ నరేందర్ తెలిపారు.

# దాదాపూర్ పాఠశాల ఆకస్మిక తనిఖీ



- ప్రజలకు అర్థమయ్యే విధంగా విద్యార్థులకు బోధించాలి..
- దోమ మండల విద్యాధికారి వెంకట్

**దోమ, సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్ )** దోమ మండల పరిధిలోని దాదాపూర్ ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం నాడు మండల విద్యాధికారి ఈ. వెంకట్ ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం పాఠశాల ప్రార్థన సమయంలో ఆయన స్వయంగా పాల్గొని విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. ప్రార్థన ముగిసిన తర్వాత ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఉత్సాహంగా మాట్లాడారు. ?పిల్లలందరూ రోజూ బడికి క్రమం తప్పకుండా రావాలని, బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఉదయం పూట అందిస్తున్న అల్పాహారాన్ని, మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.

**భోజనం నాణ్యత ఎలా ఉందంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.**

భోజనం రుచిగా, శుభ్రంగా ఉందని విద్యార్థులు సంతోషంగా సమాధానం చెప్పారు. ఆ తర్వాత వెంకట్ గారు ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థుల చదువు సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలు పుస్తకాలు సరిగ్గా చదువుతున్నారా లేదా అని స్వయంగా తనిఖీ చేశారు. గణితం, తెలుగు విషయాలపై కొన్ని ప్రశ్నలు వేసి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి వెంకట్ మాట్లా డుతూ..ఉపాధ్యాయులందరూ పాఠశాలకు సమయానికి రావాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వెనుకబడిన పిల్లలను ప్రత్యేకంగా తీర్చిదిద్దాలని చెప్పారు. పాఠశాలలో బోధనా పద్ధతులు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. తరగతి గదులను, పాఠశాల పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం అల్పాహారం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఉపాధ్యాయులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాధ్యాయులు, విద్యార్థులు సమన్వయంతో పనిచేస్తే పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుఅందరూ పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మించాలంటూ..

# ప్రజల పాదయాత్ర...

- పాదయాత్ర చేస్తున్న ప్రజలను అలసి చేయడం దుర్మార్గం
- అక్రమ అరెస్టులపై బీఆర్ఎస్ యువ నాయకులు వెంకటేష్ తీవ్ర ఆగ్రహం



**పరిగి, సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పరిగి మండలంలో ప్రజా సమస్యలపై జరుగుతున్న శాంతియుత పోరాటాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గమని పరిగి మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, లక్నాపూర్ గ్రామ వార్డు సభ్యులు వెంకటేష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. శాంతియుతంగా రోడ్డు నిర్మించాలని కోరుతూ పాదయాత్ర చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, కానీ ప్రభుత్వం పోలీసు బలగాలను ఉపయోగించి ప్రజల గొంతు నొక్కాలని చూస్తోందని ఆయన విమర్శించారు. సరిగ్గా రెండేళ్ల క్రితం పరిగి పట్టణం బీజాపూర్ నుంచి లక్నాపూర్ వరకు డబల్ రోడ్డు నిర్మి స్తామని శంకుస్థాపన చేసి ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. కానీ, ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు రోడ్డు పనుల్లో కనీస పురోగతి లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు పూర్తి చేయకపోగా, ప్రజల అసహనాన్ని కప్పిపుచ్చుకోవడానికి అక్రమ అరెస్టులకు పాల్పడటం పాలకుల అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరిన పాదయాత్రను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ప్రజల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉందో మరో సారి స్పష్టమైందని వెంకటేష్ విమర్శించారు. అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పుకునే నాయకులు, కనీసం గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించడంలో ఎందుకు విఫలమయ్యారని ఆయన నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, ప్రజల ప్రాథమిక అవసరాలను కూడా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. లక్నాపూర్ ప్రజల రాకపోకలకు గుంతల రోడ్లతో నరకం కనిపిస్తున్నా స్థానిక ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులను ప్రారంభించి మధ్యలోనే నిలిపి వేయడం వెనుక అసలు మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిష్కరించమని కోరితే పోలీసులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజల పక్షాన నిలబడి మరింత ఉద్ధృతంగా పోరాటాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను, కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్నాపూర్ డబల్ రోడ్డు పనులను తక్షణమే పునఃప్రారంభించి పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని పట్టుబట్టారు.

# రోడ్డు నిర్మాణం కోసం తగ్గేదేలే అంటున్న ప్రజలు

- రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజల పాదయాత్ర
- శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు
- మిట్ట కోడూరు గ్రామ సర్పంచ్ మాణిక్యం ముందస్తు అరెస్టు..



**పరిగి,సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** గత రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా, ఎమ్మెల్యే ప్రచార ఆర్భాటాలు తప్ప క్షేత్రస్థాయిలో పనులు మాత్రం జరగడం లేదు. మా గ్రామాల ప్రజల రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభించాలని డిమాండ్, తమ గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలంటూ గత రెండేళ్లుగా ఎదురుచూసి విసిగిపోయిన ప్రజలు చివరకు రోడ్డెక్కారు. రోడ్డు నిర్మించేంతవరకు తమ ఉద్యమం ఆపేది లేదని స్పష్టం చేస్తూ వారు చేపట్టిన శాంతియుత పాదయాత్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఆందోళనను అణచి వేసేందుకు పోలీసులు ప్రయత్నించడం, తెల్లవారుజా మునే సర్పంచ్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం నుండి లక్నాపూర్ ప్రాజెక్టు వరకు డబల్ రోడ్డు నిర్మిస్తామని గత రెండేళ్ల క్రితం ఘనం గా ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రెండే ళ్లు కావస్తున్న రోడ్డు పనులు మొదలు పెట్టకపోవడంతో పరిగి మండలం మిట్ట కోడూరు లక్నాపూర్, గ్రామాల ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే తీరుకు నిరసనగా రోడ్డు నిర్మాణ డిమాండ్‌తో ప్రజలు తల పెట్టిన శాంతియుత పాదయాత్రను భగ్నం చేసే ఒదుకు పోలీసులు పకడ్బందీ చర్యలు చేప ట్టారు. ఇందులో భాగంగానే, తెల్లవా రుజామున నిద్రలేవక ముందే పరిగి మండ లం మిట్ట కోడూరు గ్రామ సర్పంచ్ మాణి క్యంను పోలీసులు ఎటువంటి సరైన కారణాలు చూపకుండా బలవంతంగా అక్రమ ంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**స్థానిక ఎమ్మెల్యే తీరుపై సర్పంచ్ మాణిక్యం తీవ్ర విమర్శలు**

పోలీస్ స్టేషన్‌కు తరలించే ముందు మిట్టగోడూరు గ్రామ సర్పంచ్ మాణిక్యం మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ..గత రెండేళ్ల క్రితం మా గ్రామానికి రోడ్డు పనులు చేపడుతు న్నామ ంటూ స్థానిక ఎమ్మెల్యే గొప్పలు చెప్పు కున్నా రు. పెద్దఎత్తున ప్రచార ఆర్భాటాలు చేసుకుని, భూమి పూజలు చేసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు హడావుడి చేశారు. కానీ, పనులు ప్రారంభించి సరిగ్గా రెండేళ్లు గడుస్తున్నా నేటికీ కనీసం మట్టి రోడ్డు కూడా వేయలేదు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం హామీలు ఇవ్వడం, గెలిచాక ప్రజ ల బతుకులను గాలికొదలడం సిగ్గుచేటు. రోడ్డు లేక వర్షాకాలంలో మా గ్రామాల ప్రజ లు పడుతున్న నరకయాతన ఆ



నాయకులకు కనిపించడం లేదా”అని మాణిక్యం తీవ్ర ఆరోపణలు చేశారు. రోడ్డు వేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

**ఆయా గ్రామాల ప్రజల హెచ్చరిక**

పాదయాత్రలో పాల్గొన్న వివిధ గ్రామాల ప్రజలు మా ఊరికి బస్సు రావాలన్నా, ఏదైనా అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి వెళ్లాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయా ణించాల్సి వస్తోంది. గుంతలమయమైన ఈ రోడ్ల వల్ల గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్ల కిందటే రోడ్డు వస్తుందని సంబరపడ్డాం, కానీ మోసపో యాం.



ఎమ్మెల్యే , మీ ప్రచార ఆర్భాటాలు ఆపి మా బతుకులు మార్చే మంచి రోడ్డు వేయండి. మా సర్పంచ్‌ను అరెస్ట్ చేసినంత మాత్రాన మా గళాన్ని అణచివేయలేరు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు రాత్రింబవళ్లు ఇక్కడే బైఠాయించి ఉద్యమిస్తామని హెచ్చరి ంచారుఓట్లు అడగడానికి వచ్చేటప్పుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? రోడ్డు నిర్మించకపోతే రాబోయే రోజుల్లో ప్రజా ప్రతినిధులను గ్రామాలలోకి రానివ్వకుండా అడ్డుకుంటని హెచ్చరించారు

**మల్లిగాని పండుగ వినతిపత్రం అందజేసిన - ఆయా గ్రామాల ప్రజలు**

నిరసన కార్యక్రమం అనంతరం సర్పంచ్ మాణిక్యం, ఆయా గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు నేరుగా పరిగి మండల పరిధి లోని సంబధిత శాఖ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు అధికారుల ఎదుట తమ సమస్యలను ఏకరువు పెట్టారు.

## భూ భారతి కాదు భూ హారతి
# హరీశ్ రావు ఫైర్




భూ భారతి కాదు.. అది భూ హారతి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో భూ భారతి అక్రమాలపై ఆధారాలను బయటపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో రాధ అనే వృద్ధురాలికి చెందిన భూమిని భూ భారతి ద్వారా కబ్జా చేశారు. బాధితురాలికి తెలియకుండానే ఆమె భూమిని వేరే వారి పేరిట రిజిస్ట్రేషన్ చేశారని మండిపడ్డారు. కేవలం 10 రోజుల్లోనే ఆమె భూమిని ఆమెకు కాకుండా చేశారు. ధరణిని తీసేసి భూ భారతి తీసుకు రావడానికి ముఖ్య కారణం ఇదేనని విమర్శి ంచారఅలాగే రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పసుమాముల గ్రామంలో అనుముల తిరుపతిరెడ్డి భూ కుంభకోణాన్ని బయటపెట్టారు. గతంలో అనుముల తిరుపతిరెడ్డికి వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 5 నెలల్లోనే అనుముల తిరుపతిరెడ్డికి సానుకూలంగా భూమి డాక్యుమెంట్లు మార్చేశారని ఆరోపించారు. ఆ భూమిలో ప్రజలందరూ బిల్డింగ్‌లు కట్టుకుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అది వ్యవసాయ భూమి అని అనుముల తిరుపతిరెడ్డి పేరిట డాక్యుమెంట్లు సిద్ధం చేసిందన్నారు.

## కేటీఆర్ ఫోన్ నుంచి ప్రభాస్‌కు ప్రాంక్ కాల్ షాకై
# ఫోన్ కట్ చేసిన డార్లింగ్

ది అండర్ 18 వరల్డ్' అనే యూత్ టాక్ షోలో పాల్గొన్న కేటీఆర్‌కు అక్కడున్న చిన్నారులు ఒక క్రేజీ ఛాలెంజ్ విసిరారు. మీ ఫోన్ నుంచి నేరుగా సూపర్ స్టార్ ప్రభాస్‌కు కాల్ చేయాలని కోరడంతో, కేటీఆర్ ఏమాత్రం ఆలోచించకుండా తన వ్యక్తిగత ఫోన్ నుంచి డార్లింగ్ ప్రభాస్‌కు డయల్ చేశారు. అవతలి వైపు నుంచి ప్రభాస్ ఫోన్ లిఫ్ట్ చేసి “గుడ్ ఈవెనింగ్ సార్” అంటూ ఎంతో ఆప్యాయంగా మాటాడారు. వెంటనే ఆ చిన్నారులు ఫోన్‌ను తమ చేతిలోకి తీసుకుని సరదాగా ప్రాంక్ చేయడం ప్రారంభించారు. రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తుంటే ఒక ఫోన్ దొరికిందని, చూస్తే ఇందు మాట్లాడకుండా కాల్ కట్ చేసేశారు.

# ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న పట్టించుకోరా

- రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజల పాదయాత్ర
- అక్రమ అరెస్టులపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం



**పరిగి, సెప్టెంబర్ 12 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పరిగి మండలం లక్నపూర్ రోడ్డు దారుణమైన స్థితి కారణంగా ప్రయాణికులు స్థానికులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల నిత్యం ప్రమ్షిదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాదయాత్రగా రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను తెలిపారు. శంకుస్థాపన చేసి ఏళ్లు గడుస్తున్నప్పటికీ రోడ్డు నిర్మాణం మాత్రం ముందుకు సాగలేదని వారు మండిపడ్డారు. మహా ఆర్భాటంగా ప్రారంభించిన లక్నపూర్ రోడ్డు పనులు చివరికి కేవలం శిలాఫలకాలకే పరిమితం అయ్యాయని దుయ్యబట్టారు. రోడ్డు సరిగ్గా లేక అమాయకుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నా, స్థానిక ఎమ్మెల్యేకి మాత్రం కనీసం బుద్ధి రావడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కూడా ఈ సమస్య మరింత జాప్యం కావడానికి కారణమని వారు ఆరోపించారు. పరిగి నుంచి లక్నపూర్ మార్గంలో ఉన్న అన్ని గ్రామాల ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మిట్టకోడూరు, చిగురపల్లి, లక్నపూర్, గోవిందపూర్, కిష్టమ్మా గుడి తండా, పరిగి మున్సిపల్ 8వ వార్డు గ్రామస్తులు అందరూ కలిసి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని కలిశారు. ప్రభుత్వంతో పోరాటం చేయాలని వారు ఆయనను కోరారు. గ్రామస్తుల ఆవేదనను ఆలకించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాటాడుతూ.. ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడం చేతకాని ఎమ్మెల్యే, కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకోవడం తప్ప, పనులు పూర్తి చేయాలనే ఆలోచన అధికార పార్టీ నాయకులకు లేదని మండిపడ్డారు. వెంటనే లక్నపూర్ రోడ్డు పనులను ప్రారంభించకపోతే బాధిత గ్రామాల ప్రజలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని కొప్పుల మహేష్ రెడ్డి గ్రామస్తులకు గట్టి హామీ ఇచ్చారు.

**ప్రజలు పడుతున్న నరకయాతున ఎమ్మెల్యే కు పట్టడం లేదు. - మాణిక్యం**

మిట్టకోడూరు గ్రామ సర్పంచ్ మాణిక్యం మాట్లాడుతూ.. “మా గ్రామాల ప్రజలు పడుతున్న నరకయాతన ఎవరికీ పట్టడం లేదు. అత్యవసర సమయాల్లో గర్భిణీ స్త్రీలను, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఆసుపత్రికి తరలించాలంటే ఈ గుంతల రోడ్డు వల్ల సకాలంలో వెళ్లలేక దారిలోనే ప్రాణాలు కోల్పోతున్నారు.

రోడ్డు నిర్మాణం కోసం ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయి ంది. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ఎమ్మె ల్యే కళ్ళు తెరిచి లక్నపూర్ రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి.

లేదంటే ప్రజాగ్ర హాన్ని ఎదుర్కొవాల్సి వస్తుంది” అని తీవ్రంగా హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు యువకులు తది తరులు పాల్గొన్నారు.

# టీచర్ల ఇష్టారాజ్యం పట్టించుకోని ఎంఈవో
## ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన డీఈవో



మునిపల్లి: మునిపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు (ఎమ్ఎష్ట్రవతీం) ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారనే విమర్శలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై మునిపల్లి మండల విద్యాధికారి భీమ్ సింగ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో మండలంలోని మేళసంఘం గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి రోహిణి సస్పెండ్ చేశారు. ఈ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వీరన్న (మ్యాథ్స్), భానుప్రకాష్ (ఫిజికల్ సైన్స్) ఉపాధ్యాయులు కొంతకాలంగా పాఠశాలకు వచ్చి సంతకం చేసి, పాఠాలు బోధించకుండా బయటకు వెళ్లి, పాఠశాల ముగిసే సమయానికి వచ్చి సంతకం చేసి ఇంటికి వెళున్నారు. ఈ పాఠశాలను జిల్లా విద్యాధికారి (ఇజూా) రోహిణి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. స్కూలుకు వచ్చి సంతకం చేసి బయటకు వెళ్లి తిరిగి వచ్చిన ఆ ఉపాధ్యాయులపై డీఈవో మండిపడ్డారు. ఆ ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శశికళ, సిబ్బంది ఉషారాణి, మోహన్ బాబులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ప్రిన్సిపల్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని డీఈవో అన్నారు.

పట్టించుకోని విద్యాధికారి

మునిపల్లి విద్యాధికారి (వీజూా) భీమ్ సింగ్ పర్యవేక్షణ లేకపోవడంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో విధుల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు మునిపల్లి చౌరస్తా, బుధేరా చౌరస్తా, కంకోల్ గ్రామాల్లోని టీ కొట్టు, హోటళ్ల వద్ద కబుర్లు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంఈవో భీమ్ సింగ్ ముంబై జాతీయ రహదారికి దగ్గర్లో ఉన్న ప్రభుత్వ బడుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు తప్ప మండల కేంద్రంలోని దూరంగా ఉన్న పాఠశాలలను తనిఖీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిన్నారని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు.మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలు (12), ప్రాథమిక ఉన్నత పాఠశాలలు (8), ప్రాథమిక పాఠశాలల (31) ఉన్నాయి. వీటిల్లో 4,680 మంది విద్యార్థులు చదువుతు న్నారు. 282 మంది ఉపాధ్యా యులు విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు లేకపోవడంతో మన్సాన్ పల్లి ప్రభుత్వ పాఠశాలను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఎంఈవో పర్యవేక్షణా లోపంతో ఉపాధ్యాయులు నిర్లక్ష్య ంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించడం లేదనే విమర్శలు వినిపి స్తున్నాయి.మేళసంఘం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు కేవలం 26 మందే విద్యార్థులు చదువుతు న్నారు.

శనివారం,
సెప్టెంబర్ 12, 2026
తెలంగాణ డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక




# మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలతో ప్రజాదర్బార్




**గజపతినగరం, సెప్టెంబర్ 11,** రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గ నల్లమూలల నుండి విచ్చేసిన 30 మంది దరఖాస్తుదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా గంట్యాడ శ్రీదేవి మాట్లాడుతూ దరఖాస్తుదారుల నుండి తీసుకున్న వినతులను అధికారులు పరిష్కరించేలా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించినట్లు శ్రీదేవి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించటమే ప్రజాదర్బార్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, ఓ ఎస్ డి శ్రీధర్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# వినాయకచవితి ఉత్సవాల సమయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు,

**ఏలూరు, సెప్టెంబర్, 11 :** వినాయకచవితి ఉత్సవాల సమయంలో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వినాయకచవితి ఉత్సవాల సమయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు, ఎన్నికలు, ఎస్ఐఆర్, కొత్త సామాజిక పెన్షన్ దరఖాస్తులు, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ కార్యాలయం నుండి శుక్రవారం సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో జేసీ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ మట్టి వినాయకులను భక్తిశ్రద్ధలతో పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వినాయకచవితి ఉత్సవాల సమయంలో, నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మండల, గ్రామ స్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేసి, వినాయకచవితి ఉత్సవాల సమయంలో బాణాసంచా, విద్యుద్ఘాతం వంటి ప్రమాదాలు జరగకుండా, నిమజ్జన సమయంలో ముఖ్యంగా ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా బాణాసంచా అనధికార నిల్వలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఒకేరోజు ఎక్కువ సంఖ్యలో నిమజ్జనాలు జరగకుండా చూడాలన్నారు. బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కొత్తగా



సామాజిక పెన్షన్ల కోసం 16 వేల 316 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి దరఖాస్తులను పరిశీలించి ఎంపిడిఓ లాగిన్ కి పంపాలన్నారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాలో సవరణలు, అభ్యంతరాలపై అందిన దరఖాస్తులు నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఓటర్ల తుది జాబితా పేర్లను పరిశీలించి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల లాగిన్ కి పంపాలని జేసీ ఆదేశించారు. ఈనెల 12వ తేదీన జిల్లాలో నిర్వహించే ప్రత్యేక జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొనే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఇంచార్జ్ డిఆర్ఓ ఎం. ముక్కంటి, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ లు లక్ష్మి ప్రసన్న, రమణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓ, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కులాయి నిమిత్తం 479.63 కోట్లు

## ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకు కృతజ్ఞతలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, సెప్టెంబర్ 11,**



ఇంటింటికి కులాయి నిమిత్తం జల జీవన్ మిషన్ నుండి హర్ ఘర్ జల్ పథకంలో 479.63 కోట్లు మంజూరు చేయటం పట్ల రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా 1329 గృహాలకు గాను 711 పనులకు గాను నిధులను మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ నిధులతో హర్ ఘర్ జల్ పథకాన్ని 2029 నాటికి నూరు శాతం వేగవంతంగా పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ లకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటింటికి కులాయి నిమిత్తం 479.63 కోట్లు

## ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకు కృతజ్ఞతలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, సెప్టెంబర్ 11,**
ఇంటింటికి కులాయి నిమిత్తం జల జీవన్ మిషన్ నుండి హర్ ఘర్ జల్ పథకంలో 479.63 కోట్లు మంజూరు చేయటం పట్ల రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా 1329 గృహాలకు గాను 711 పనులకు గాను నిధులను మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ నిధులతో హర్ ఘర్ జల్ పథకాన్ని 2029 నాటికి నూరు శాతం వేగవంతంగా పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ లకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# రెండో రోజు శాంతిభద్రతలపై జరిగిన సమీక్ష



**అమరావతి** సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండో రోజు శాంతిభద్రతలపై జరిగిన సమీక్షకు హాజరైన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, డ్రగ్స్ నియంత్రణ, మహిళల భద్రత, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల దర్యాప్తు, ఫోరెన్సిక్ సేవలు, పోలీసుల స్పందన వేగం, కన్విక్షన్ రేట్ పెంపు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు.

## పరిగి ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడిన మాటలు

# పచ్చి అబద్ధాలు

- ఇంకా ఎన్నాళ్లు ఇలా అబద్ధాలు ప్రచారాలు చేస్తారు..
- ఓ ఎమ్మెల్యేగా ఇన్ని అబద్ధాలు మాట్లాడడం మీకే చెల్లుతుంది
- ప్రాణాలైనా ఇస్తాం భూములు ఇచ్చేది లేదంటూ రైతులు ఆందోళన చేస్తుంటే
- కాడ్లాపూర్ రైతులు భూములు ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పడం సిగ్గుచేటు..
- కాడ్లాపూర్ మాజీ సర్పంచ్ జంగయ్య

**పరిగి, సెప్టెంబర్ 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఇండస్ట్రీ పార్కు అభివృద్ధి పేరుతో పేద రైతులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తున్న స్థానిక ఎమ్మెల్యే తీరుపై పరిగి మండలం కాడ్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు పచ్చి అబద్ధాలు అని, రైతుల పొట్ట కొట్టేలా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చేసిన తప్పుడు ప్రకటనలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, అన్నదాతలను మోసం చేసే ఈ కుట్రలను ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ?గతంలో ఇండస్ట్రీ పార్కు ఏర్పాటును వ్యతిరేకిస్తూ కాడ్లాపూర్, కాలాపూర్ రైతులు నెల రోజుల పాటు రోడ్డెక్కి సర్కారు తీరుపై తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టారని జంగయ్య గుర్తుచేశారు. “మా ప్రాణాలు పోయినా సరే, మా భూములు మాత్రం ఇచ్చే ప్రసక్తే లేదు” అంటూ రైతాంగం ముక్తకంఠంతో తేల్చిచెప్పిన విష యాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశాం ం. అయినాసమాజానికి, రైతులకు అబద్ధాలు చెబుతూ శాసనసభలో మాత్రం ‘కాలాపూర్ రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు’ అని ఎమ్మెల్యే చెప్పడం అత్యంత దుర్మార్గమని జంగయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ.. రైతుల ఉసురు తగులు తుం ది: నెలల తరబడి ఎండనకా, వాననకా అన్నదాతలు రోడ్డెక్కి కన్నీరుమున్నీరైతే ఎమ్మెల్యే గారికి



ఆ దృశ్యాలు కనిపించలేదా? అసెంబ్లీ సాక్షిగా కాలాపూర్ రైతులు భూములు ఇచ్చారంటూ తప్పుడు ప్రకటనలు చేయడం రైతుల పొట్ట కొట్టడమే అవుతుంది. పేద రైతుల పచ్చని పంట పొలాలను బలవంతంగా లాక్కొని ఇండస్ట్రీ పార్కు కడతామంటే రైతులు ఊరుకోరు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అనుసరిస్తున్న ఈ దుర్మార్గపు, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండి స్తున్నాము. మా భూములే మా బతుకులు, మా జీవితాలు. మా శవాల మీద నుంచే ఇండస్ట్రీ పార్కు వెళ్లాల్సి వస్తుంది తప్ప, అంగుళం భూమిని కూడా వదిలేది లేదు. రైతుల పక్షాన నిలవాల్సిన ప్రజాప్రతినిధే ఇలా మాట్లాడుతుంటే ఇక ఎవరికి చెప్పుకోవాలని జంగయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎమ్మెల్యే తన తప్పుడు ప్రకటనను ఉపసంహరించుకోవాలి. లేనిచో రానున్న రోజుల్లో రైతుల ఆగ్రహాన్ని, ప్రజా ఆగ్రహాన్ని చవిచూడక తప్పదని జంగయ్య తీవ్రంగా హెచ్చరించారు. అన్నదాతల కష్టాలను పూర్తిగా విస్మరించి, వారి పొలాలను బలవం తంగా లాక్కునే కుట్రలో భాగంగానే ఎమ్మెల్యే ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని జంగయ్య ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన తీరు మార్చుకోవాలని, లేదంటే రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రీవెన్స్‌కు 136 అర్జీలు

- ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి
- అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యకు పరిష్కారం
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య

**నందిగామ, సెప్టెంబర్ 11, 2026**
ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి 136 అర్జీలను స్వీకరించడం జరిగిందని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు.ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గ స్థాయిలో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. నందిగామ–మధిరరోడ్డులోని ఆర్.ఎస్.గార్డెన్స్ నందు జరిగిన ఈ ప్రత్యేక గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య.. అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 136 అర్జీలు అందగా వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 69, పంచాయతీరాజ్‌కు 19, స్వర్ణ గ్రామం–స్వర్ణ వార్డుకు 15, పట్టణ పరిపాలనకు 9, విద్యుత్‌కు 5, సర్వేకు 4, రహదారులు–భవనాల శాఖకు 4, విద్యా శాఖకు 3 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా వైద్య ఆరోగ్యం శాఖకు 2, గృహ



నిర్మాణం శాఖకు 2, పోలీసు, డ్వామా, రిజిస్ట్రేషన్, కాలుష్య నియంత్రణ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ అర్జీలను క్షుణ్నంగా పరిశీలించి నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జేసీ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజల చెంతకే అధికారులు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించే లక్ష్యంతో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారత్-అఫ్ఘానిస్థాన్ తొలి టీ20పై క్లారిటీ.. మ్యాచ్ డేట్‌పై వీడిన చిక్కుముడి..?



భారత్-అఫ్ఘానిస్థాన్ తొలి ›20× మ్యాచ్‌పై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలోనే మ్యాచ్ జరగనుంది. మ్యాచ్ తేదీ మారొచ్చన్న ప్రచారం నేపథ్యంలో అభిమానుల్లో నెలకొన్న సందేహాలు ఇప్పుడు తొలగిపోయాయిపోలీసుల లేఖతో మొదలైన గందరగోళం..భారత్, అఫ్ఘానిస్థాన్ మూడు మ్యాచ్‌ల టీ20ఐ సిరీస్ కోసం ఢిల్లీకి చేరుకున్నాయి. ఇరు జట్లు అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రాక్టీస్ కూడా ప్రారంభించాయి. అయితే తొలి మ్యాచ్ తేదీని మార్చాలని ఢిల్లీ పోలీసుల ట్రాఫిక్ విభాగం నుంచి ఢిల్లీ క్రికెట్ సంఘానికి లేఖ వెళ్లడంతో ఒక్కసారిగా గందరగోళం మొదలైంది. ఢిల్లీలో ప్రత్యేక పరిస్థితులు.. సెప్టెంబర్ 13న మ్యాచ్ జరగాల్సి ఉండగా, అదే సమయంలో ఢిల్లీలో భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ఇతర కార్యక్రమాలు ఉండటంతో ట్రాఫిక్, భద్రత నిర్వహణపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో మ్యాచ్‌ను మరో తేదీకి మార్చే అవకాశం ఉందన్న చర్చ తెరపైకి వచ్చింది. అయితే సంబంధిత వర్గాల మధ్య సమన్వయంతో మ్యాచ్ నిర్వహణకు మార్గం సుగమమైంది.ూడు మ్యాచ్‌లు ఢిల్లీలోనే..ఈ సిరీస్‌లో మొత్తం మూడు ›20×లు జరగనున్నాయి. తొలి మ్యాచ్ సెప్టెంబర్ 13న, రెండో మ్యాచ్ సెప్టెంబర్ 15న, మూడో మ్యాచ్ సెప్టెంబర్ 17న జరగనున్నాయి. మూడు మ్యాచ్‌లకూ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియమే వేదిక. ఈ సిరీస్‌ను అఫ్గానిస్థాన్ తన ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (ఖీబ్‌బతీవ ›శీబతీం ౄతీశీస్త్రతీఋఎఎవ)లో బాగంగా నిర్వహిస్తోంది.మ్యాచ్‌కు రంగం సిద్ధం..తొలి ›20×కి సంబంధించి తేదీ మార్పుపై వచ్చిన సందేహాలు తొలగిపోవడంతో ఇరు జట్లు తమ ప్రణాళికల ప్రకారం మ్యాచ్‌కు సిద్ధమవుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న జరిగే ఈ పోరుతో మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది.

# దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్.. ఖాతాదారులకు బిగ్ అలర్ట్..




బ్యాంకింగ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. సెప్టెంబర్ 11వ తేదీన బ్యాంకు సేవల్లో అంతరాయం ఏర్పడనుంది. శుక్రవారం దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగనున్నారు. తమ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఇవాళ ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని, అలాగే పీఐఎల్‌ఐ విధానంపై పునరాలోచన చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమ్మె కారణంగా శుక్రవారం బ్యాంకింగ్ సేవలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. శుక్రవారం సమ్మెతో పాటు సెప్టెంబర్ 12వ తేదీన రెండో శనివారం, సెప్టెంబర్ 13వ తేదీన ఆదివారం, సోమవారం వినాయక చవితి పండుగ సెలవుల కారణంగా బ్యాంకులు వరుసగా నాలుగు రోజులు మూసి ఉండనున్నాయి.ఈ నాలుగు రోజుల పాటు బ్యాంక్ వినియోగదారులు నగదు లావాదేవీలు, చెల్లింపులు, ఇతర బ్యాంకింగ్ కార్యకలాపాలను పొందటంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. శుక్రవారం సాధారణంగా జరిగే లావాదేవీలన్నీ నిలిచిపోతాయి. ఏటీఎం సేవలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నప్పటిక.. పెద్ద మొత్తంలో నగదు అవసరమయ్యేవారు ముందుగానే ఏర్పాట్లు చేసుకుంటే మంచిదని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థపై ఈ సమ్మె ప్రభావం చూపనుంది. దీంతో ఉద్యోగుల డిమాండ్లపై త్వరితగతిన స్పందించి పరిష్కారం కనుగొనాలని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఐదు రోజుల పనిదినాలని డిమాండ్ చేస్తూ సుమారు ఎనిమిది లక్షల మంది ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొననున్నారు. ప్రభుత్వ రంగ, ప్రైవేటు, విదేశీ, ప్రాంతీయ గ్రామీణ, సహకార బ్యాంక్ సేవల్లో అంతరాయం ఏర్పడనుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రముఖ బ్యాంకుల కార్యకలాపాలు ప్రభావితం కానున్నాయి.ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్‌తో సహా తొమ్మిది బ్యాంకు ఉద్యోగుల, అధికారుల సంఘాల కూటమి యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. నెలలో అన్ని శనివారాలని బ్యాంకు సెలవులుగా ప్రకటించాలని యూనియన్లు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్‌ను ఆమోదించడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని ఆరోపిస్తూ యూనియన్లు ఈ సమ్మెను నిర్వహిస్తున్నాయి. ఉద్యోగుల డిమాండ్లు నెరవేరే వరకు నిరసనలు కొనసాగుతాయని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. ఇప్పుడు తమ సమస్యను పరిష్కరించకపోతే ఈ నెలలో మరోసారి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. సెప్టెంబర్ 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మరోసారి సమ్మె చేపట్టను న్నట్లు ప్రకటించింది. దీంతో అప్పుడు ఐదు రోజుల వరుసగా బ్యాంకులు క్లోజ్ కానున్నాయి.

# హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాక్‌ఫ్లిప్ క్యాచ్ వీడియో వైరల్



హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుతమైన బ్యాక్‌ఫ్లిప్ క్యాచ్ పట్టిందంటూ వైరల్ అయిన వీడియో నిజమైనది కాదు. సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్న ఈ క్లిప్ ఏఐ జనరేటేట్ వీడియోగా తేలింది. వీడియోలో ఓ మహిళా క్రికెటర్ పరుగెత్తుకుంటూ వచ్చి గాల్లో సోమర్‌సాల్ట్ చేస్తూ క్యాచ్ పట్టినట్టు కనిపిస్తుంది. కొందరు నెటిజన్లు ఆమెను హర్మన్‌ప్రీత్‌గా పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో భరీ ప్రచారం..

అసాధారణంగా కనిపించిన ఈ క్యాచ్ వీడియో సహజంగానే సోషల్ మీడియా దృష్టిని ఆకర్షించింది. అత్యంత కష్టమైన రీతిలో ఫీల్డర్ క్యాచ్ అందుకున్నట్టుగా ఫుటేజ్ ఉండటంతో పలువురు దాన్ని నిజమైనదిగా భావించారు. అయితే వీడియోలో కనిపించే దృశ్యాలు వాస్తవ మ్యాచ్‌లో చోటుచేసుకున్నవి కావు.

ఏఐ ఫుటేజ్‌తో పెరుగుతున్న ముప్పు..

ఏఐ జనరేటేడ్ కంటెంట్ వేగంగా విస్తరిస్తుండటంతో నిజమైన ఫుటేజ్, డిజిటల్‌గా రూపొందించిన వీడియో మధ్య తేడాను గుర్తించడం కష్టమవుతోంది. వినోదం కోసం కొందరు ఇలాంటి వీడియోలను షేర్ చేసినా.. అవి అసలైన మ్యాచ్ వీడియోలుగా ప్రచారం అయితే ప్రేక్షకులను తప్పుదోవ పట్టించే అవకాశం ఉంటుంది.

డీప్ ఫేక్ వీడియోలను ఎలా గుర్తించాలి?డీప్ ఫేక్ టెక్నాలజీ () ద్వారా వీడియోలు, ఫొటోలు, ఆడియోలను మార్చి.. ఒక వ్యక్తి అసలు చేయని పనిని చేసినట్టుగా చూపించవచ్చు. ముఖ్యంగా ప్రముఖ క్రీడాకారులు, సెలబ్రిటీలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఆన్‌లైన్‌లో విస్తారంగా అందుబాటులో ఉండ టం వల్ల ఇలాంటి నకిలీ కంటెంట్ తయారీకి అవకాశం ఎక్కువగా ఉంటుంది. అసాధారణంగా పర్ఫెక్ట్‌గా లేదా వాస్తవానికి మించిన దృశ్యాలు కనిపించినప్పుడు వెంటనే నమ్మకుండా ఒరిజినల్ సోర్స్ (శీతీఅస్త్రఱఅఖీ ంశీబతీఎవ) ను పరిశీలించడం మంచిది. సోషల్ మీడియా ప్రైవసీ సెట్టింగ్స్ (జూతీఱ- ఋఎఎ ంవ్‌ఱఅస్త్రం)ను బలోపేతం చేయడం, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించడం, ఖాతాలకు అదనపు సెక్యూరిటీ పెట్టుకోవడం కూడా ఉపయోగపడతాయి.షేర్ చేసే ముందు చెక్ చేయాలి..వైరల్ అవుతున్న ప్రతి క్రికెట్ వీడియో (నిజమైన మ్యాచ్ ఫుటేజ్ కాదనే విషయాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. ముఖ్యంగా ప్రముఖ ఆటగాళ్ల పేర్లతో వచ్చే అసాధారణ వీడియోలను షేర్ చేసే ముందు వాటి మూలాన్ని నిర్ధారించుకోవడం కీలకం. హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాక్‌ఫ్లిప్ క్యాచ్‌గా ప్రచారం పొందిన ఈ వీడియో కూడా ఇదే విధంగా ఏఐతో చేసింది.

# బ్యాంకుకు వెళ్లాల్సిన పనిలేదు




ఒక వ్యక్తి బ్యాంకు ఖాతా తెరిస్తే వారం తర్వాత అతని ఇంటికి ఏటీఎం కార్డు చేరుతుంది. ఇప్పుడు చాలా సందర్భాలలో మీరు మీ ఏటీఎం కార్డును ఒక రోజులోనే పొందవచ్చు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఒక కొత్త సౌకర్యాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. అందుకే ఇప్పుడు మీరు నేరుగా ఏటీఎం నుండే డెబిట్ కార్డును పొందవచ్చు. ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం..గ్లోబల్ ఫైటెక్ ఫెస్ట్ 2026 సెప్టెంబర్ 8 నుండి 11 వరకు ముంబైలో జరగనుంది. దీని కారణంగా డీఎఫ్ఎస్ కార్యదర్శి మరుసటి రోజు, అంటే ఈరోజు సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం ఈ కొత్త సదుపాయాన్ని ప్రారంభించనున్నారు. ఈ కొత్త సదుపాయం పాత డెబిట్ కార్డ్ జారీ చేసే ప్రక్రియను పూర్తిగా మార్చేస్తుంది.

ఈ కొత్త సదుపాయం ప్రధాన లక్ష్యం డెబిట్ కార్డుల జారీ ప్రక్రియను సులభతరం చేయడం. ఇప్పుడు ఇది మరింత సులభంగా, వేగంగా మారింది. ప్రస్తుతం కొత్త డెబిట్ కార్డు పొందాలంటే, వినియోగదారులు బ్యాంకు శాఖకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత కార్డు జారీ అయ్యి వినియోగదారుడికి చేరడానికి సమయం పట్టవచ్చు. కానీ ఇప్పుడు ఏటీఎంల వంటి కొత్త సదుపాయాలతో కార్డును మరింత వేగంగా పొందవచ్చనే ఆశ వినియోగదారులలో పెరిగింది.శాఖలపై తక్కువ ఆధారపడటంఈ వ్యవస్థను ప్రారంభించిన తర్వాత వినియోగదారులు బ్యాంకు శాఖకు వెళ్లకుండా ఏటీఎంల ద్వారా కూడా డెబిట్ కార్డులను పొందవచ్చు. దీనివల్ల వినియోగదారులకు సమయం ఆదా అవుతుంది. అలాగే, కార్డు జారీ ప్రక్రియ కూడా మరింత సౌకర్యవంతంగా మారుతుంది. దీనివల్ల వినియోగదారులు ముఖ్యంగా ప్రయోజనం పొందతారని భావిస్తున్నారు.కొత్త వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?ఈ కొత్త విధానం అమలులోకి వచ్చిన తర్వాత వినియోగదారులు బ్యాంకు శాఖకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే డెబిట్ కార్డును పొందుతారు. ఒకవేళ మీ డెబిట్ కార్డు పోయినా లేదా గడువు ముగిసినా, మీరు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల పదేపదే శాఖకు వెళ్లవలసిన శ్రమ తొలగిపోతుంది. మీరు సమీపంలోని ఏటీఎంకు వెళ్లి డెబిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగలుగుతారు.ఈ చర్య బ్యాంకింగ్ సేవలను మరింత ఆధునికీకరిస్తుంది. వినియోగదారులు ఏటీఎం ఆధారిత డెబిట్ కార్డులను జారీ చేసుకునే సౌకర్యాన్ని పొందవచ్చు. దీనివల్ల సేవలు మరింత వేగవంతం అవుతాయి. అంతేకాకుండా ఇది

# : హాఫ్ సెంచరీతో చెలరేగిన షెఫాలీ..



బంగ్లాదేశ్‌తో కీలక మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 20 ఓవర్లలో 149/6 స్కోరు చేసింది. టాస్ గెలిచిన బంగ్లాదేశ్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా.. భారత్‌కు షెఫాలీ వర్మ 64 పరుగులతో మెరుగైన ఆరంభం అందించింది. చివరి వరకు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నాటౌట్‌గా నిలిచి జట్టు స్కోరును 150కి చేరువ చేసింది.షెఫాలీ వర్మ ధనాధన్ బ్యాటింగ్ఓపెనర్ షెఫాలీ వర్మ 40 బంతుల్లో 64 పరుగులు చేసింది. ఆమె ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. ఏకంగా 160.00 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేసిన షెఫాలీ.. 13.5 ఓవర్ల వద్ద 92/3 స్కోరుతో పెవిలియన్ చేరింది. సుల్తానా ఖాతూన్ బౌలింగ్‌లో సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ ఫరియానా ఎస్మిన్ క్యాచ్ పట్టింది.మిగతా బ్యాటర్ల సహకారంషెఫాలీకి తోడుగా ప్రతికా రావల్ 24 బంతుల్లో 20 పరుగులు చేసింది. వీరిద్దరూ కలిసి భారత స్కోరును 59 వరకు తీసుకెళ్లారు. అనంతరం రిచా ఘోష్ 16 బంతుల్లో 21 పరుగులు చేయగా, ఆమె ఇన్నింగ్స్‌లో రెండు సిక్సర్లు ఉన్నాయి. దీప్తి శర్మ 6 బంతుల్లో 13 పరుగులు చేసింది.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 28 బంతుల్లో 24 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఆమె ఖాతాలో రెండు సిక్సర్లు ఉన్నాయి. భారతి ఫుల్మాలి ఒక్క బంతి ఎదుర్కొని పరుగులేమీ చేయకుండానే రనౌటైంది.బంగ్లా బౌలర్లలో సుల్తానా జోరు బంగ్లాదేశ్ బౌలర్లలో సుల్తానా ఖాతూన్ 3 ఓవర్లలో 30 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసింది. మారుఫా అక్తర్ 4 ఓవర్లలో 40 పరుగులకు ఒక వికెట్, నహిదా అక్తర్ 4 ఓవర్లలో 25 పరుగులకు ఒక వికెట్, రాబేయా ఖాన్ 4 ఓవర్లలో 22 పరుగులకు ఒక వికెట్ పడగొట్టారు.20 ఓవర్లలో 149/6 భారత్ తొలి వికెట్‌ను 9 పరుగుల వద్ద కోల్పోయింది. ఆ తర్వాత ప్రతికా రావల్ వికెట్ పడే సమయానికి స్కోరు 59. షెఫాలీ నిష్క్రమించే సరికి 92/3, రిచా ఘోష్ ఔటయ్యే సమయానికి 128/4గా ఉంది. దీప్తి వికెట్‌తో 149/5 కాగా, అదే స్కోరుపై భారతి ఫుల్మాలి రనౌటైంది. దీంతో ×అ›ఋఖ ఔశీఎవఅ 149/6 (20 ౧ఱ), రన్‌రేట్ 7.45 వద్ద ఇన్నింగ్స్ ముగించింది. బంగ్లాదేశ్ ఇప్పుడు 150 పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.

# పీఎఫ్‌పై కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్.. ఇకపై రూ.25 వేలు.. త్వరలో నిర్ణయం..!




దేశంలో ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేసేవారికి ఊరట కలిగించేలా కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్ణయానికి శ్రీకారం చుడుతోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(జూఖీ) పథకం పరిధిని మరింత విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు పీఎఫ్ కనీస శాలరీ లిమిట్ రూ.15 వేలు మాత్రమే ఉంది. దీంతో రూ.15 వేలు శాలరీ ఉన్నవారు ఖచ్చితంగా పీఎఫ్‌లో చేరాల్సి ఉంటుంది. ఆ పైన వేతనం పొందేవారు స్వచ్ఛంధంగా ఇందులో చేరవచ్చు. యజమాని, ఉద్యోగి అంగీకారంతో పీఎఫ్ పరిధిలో చేరవచ్చు. దీంతో అధిక జీతం పొందేవారు పీఎఫ్ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. దీంతో పీఎఫ్ వేతన పరిమితిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తుండగా.. ఇప్పుడు కేంద్రం ఎట్టకేలకు దిగొచ్చింది.

రూ.25 వేలకు వేతన పరిమితి పెంపు..!


పీఎఫ్ శాలరీ లిమిట్‌ను రూ.25 వేలకు పెంచేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. అయితే కేంద్ర ఆర్థికశాఖ ఈ ప్రతిపాదనను కేబినెట్ ముందు ఉంచనుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన తర్వాత కొత్త వేతన పరిమితి అమల్లోకి వస్తుంది. వేతన పరిమితి పెంచడం వల్ల చాలామంది ఉద్యోగులు పెన్షన్ పరిధిలోకి రానున్నారు. రిటైర్మెంట్ తర్వాత ప్రతీనెలా పెన్షన్ ప్రయోజనాలు అందుకోనున్నారు. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుత వేతన పరిమితి రూ.15 వేలుగా ఉండటంతో.. 12 శాతం చొప్పున లెక్కిస్తే రూ.1800 కట్ అవుతుంది. దీని ప్రకారం పెన్షన్ చెల్లింపులు లెక్కిస్తారు. పెన్షన్ = (సగటు జీతం ఇ సర్వీసు కాలం)/70 ప్రాతిపదికన పెన్షన్ లెక్కిస్తారు.10 ఏళ్ల సర్వీసుకు ఎంత పెన్షన్ వస్తుంది..

ఒక వ్యక్తి 10 ఏళ్లు ఉద్యోగం చేస్తే ప్రస్తుతం ఉన్న రూ.15 వేల వేతన పరిమితి ప్రకారం రూ.2,143 పెన్షన్ వస్తుంది. అదే రూ.25 వేలకు పెంచితే రూ.3,571కి పెరుగుతుంది. ఇక 20 ఏళ్లు ఉద్యోగం చేసినవారికి ప్రస్తుతం రూ.4,714 అందుతుంది. రూ.25 వేలకు పెరిగే రూ.7,857కు పెన్షన్ అమౌంట్ పెరుగుతుంది. ఇక 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి ప్రస్తుత రూ.15 వేల లిమిట్ ప్రకారం రూ.6,857 అందుతుంది. రూ.25 వేలకు పెరిగితే రూ.11,429కి పెరుగుతుంది. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ అమౌంట్ కూడా పెరగనుంది. దీని వల్ల రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ ప్రతీ నెలా అధిక మొత్తంలో పొందవచ్చు. అయితే ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని రూ.5 వేలకు పెంచాలనే డిమాండ్లు ఉద్యోగాల సంఘాల



## ‘ఎపిక్’ సినిమా రివ్యూ..

కథ:ఆదిత్య (ఆనంద్ దేవరకొండ) చదువు అయిపోయిన తర్వాత ఇంట్లోనే ఖాళీగా ఉంటాడు. దాంతో వాళ్ల నాన్న (శివాజీ) ఆదిత్యను యుకే పంపించి చదువుకుని జాబ్ చేయమంటాడు. అమ్మానాన్న ప్రెజర్ తట్టుకోలేక లండన్ వెళ్తాడు ఆదిత్య. అక్కడికి వెళ్లిన మొదటి రోజే కడలి (వైష్ణవి చైతన్య)తో పరిచయం ఏర్పడుతుంది. ఒక్కరోజునే వీళ్లిద్దరూ మంచి స్నేహితులు అయిపోతారు. అనుకోకుండా ఆదిత్య రూమ్‌కు వచ్చిన కడలి.. అక్కడే ఉండిపోవచ్చా అని అడుగుతుంది. అలా ఇద్దరూ ఒకే రూమ్‌లో ఉంటూ లివ్ ఇన్ సాగిస్తూ ఉంటారు. కానీ నో హార్ట్ ఫీలింగ్స్ అంటూ కేవలం శారీరకంగా మాత్రమే దగ్గరవుతుంటారు. చదువు అయిపోయిన తర్వాత ఎవరి దారి వాళ్లు చూసుకుందాం అనేది వాళ్ల ఒప్పందం. కానీ 10 నెలలు కలిసున్న తర్వాత ఇద్దరి మధ్య తెలియకుండానే రిలేషన్ ఏర్పడుతుంది. అప్పుడు వాళ్లేం చేసారు.. కలిసిపోయారా లేదంటే ముందు మాట్లాడుకున్నట్లు నో హార్ట్ ఫీలింగ్స్ అంటూ బైబై చెప్పుకున్నారా అనేది అసలు కథ..కథనం:కొన్ని కథలు వినడానికి చాలా సింపుల్‌గా ఉంటాయి కానీ.. అవి స్క్రీన్ మీదకు వచ్చినపుడు చాలా కాంప్లికేటెడ్‌గా, కన్ఫ్యూజింగ్‌గా ఉంటాయి. ఎపిక్ సినిమా విషయంలో ఇదే జరిగింది. చాలా సింపుల్ కథగానే దీన్ని ఆదిత్య హాసన్ చెప్పాలనుకున్నాడు. నిజానికి అదే అతడి స్ట్రెంత్ కూడా. ఎందుకంటే 90స్‌లో అప్పటి వరకు మనం రోజూ చూసిన సంఘటనలే చాలా కొత్తగా అనిపించాయి. అలాంటిదే ఇందులో కూడా ట్రై చేసాడు. ఫస్టాఫ్ వరకు ఎలాంటి కన్ఫ్యూజన్స్ లేకుండా చాలా బాగా రాసుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్.. కానీ కీలకమైన సెకండాఫ్‌కు వచ్చేసరికి మాత్రం పూర్తిగా కన్ఫ్యూజ్ అయిపోయాడు. కథ ఉన్నచోటే ఉంటూ ఒకే రూమ్‌లో బంధీ అయినట్లు అనిపిస్తుంది. ఫస్టాఫ్ మాత్రం చాలా స్పీడ్‌గానే వెళ్లిపోయింది.. తాను చెప్పాలనుకున్న కథను బోల్డ్‌గా చెప్పాడు ఆదిత్య. సెన్సార్‌కు భయపడి వెనక్కి తగ్గలేదు.. చూసుకుందాం అన్నట్లు రాసాడు. ఇలా చెప్పాలంటే కూడా చాలా ధైర్యం కావాలి ఓ దర్శకుడికి. అసలేమాత్రం బెరుకు భయం లేకుండా ఇద్దరు అడల్ట్స్ గురించి, వాళ్ల సొంత అనుభవాల గురించి చెప్పుకొచ్చాడు ఫస్టాఫ్ అంతా చాలా రిలేటబుల్‌గా ఉంటుంది. ముఖ్యంగా అబ్రాడ్ వెళ్లిన వాళ్లకు ఈ సినిమా గట్టిగానే హిట్ చేస్తుందేమో..? ఏం తెలియని కుర్రాడు యుకే రావడం.. అక్కడికి వచ్చాక ప్రతీది తనకు కొత్తగా ఉండటం..అలాంటి సమయంలో ఓ అమ్మాయి పరిచయం.. అక్కడ్నుంచి వాళ్ళ ప్రయాణం.. అదంతా ఫటాఫట్ జరిగిపోతుంది.. ఇంటర్వెల్ వరకు నో కంప్లైంట్స్. సెకండాఫ్ అదే టెంపో మెయింటేన్ చేయలేకపోయాడు.. చేసుంటే మాత్రం నిజంగానే టైటిల్‌కు న్యాయం జరిగేదేమో..? క్లైమాక్స్‌కు ముందు వచ్చే అమ్మా నాన్నల ఫోన్ సీన్ చాలా బాగా కనెక్ట్ అవుతారు. కొడుకు బయటి దేశంలోనే ఉండాల్సిన పనిలేదు..ఆ ఒక్క ఫోన్ కాల్ హైదరాబాద్, బెంగళూరులో ఎక్కడెక్కడో కుటుంబానికి దూరంగా బతుకుతున్న వాళ్లందరినీ కదిలిస్తుంది. ఓవరాల్‌గా బోల్డ్ కథను భయం లేకుండా చూపించాడు ఆదిత్య హాసన్.నటీనటులు:ఆనంద్ దేవరకొండ బాగా నటించాడు.. స్క్రీన్ మీద అమాయకంగా కనిపించాడు..వైష్ణవి చైతన్య క్యారెక్టర్స్ సెలక్షన్ చూస్తుంటే భయమేస్తుంది.. చాలా ధైర్యం కావాలి వరుసగా ఇలాంటి బోల్డ్ క్యారెక్టర్స్ చేయడానికి..!



## ఇరుముడి నాకు రెస్పెక్ట్ తెచ్చిపెట్టిన సినిమా

మాస్ మహారాజా రవితేజ ‘ఇరుముడి’ బాక్సాఫీస్ దగ్గర సక్సెస్ ఫుల్ రన్ కొనసాగిస్తోంది. అన్ని వర్గాల ఆడియన్స్ ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. భారీ వసూళ్లతో దూసుకెళ్తున్న ఈ సినిమా నేటికీ స్ట్రాంగ్ కలెక్షన్స్ నమోదు చేస్తుండటం విశేషం. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర జోరును కొనసాగిస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ సినిమా బ్లాక్ బస్టర్ సెలెబ్రేషన్స్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంగా హీరో రవితేజ మాట్లాడుతూ.. మా డైరెక్టర్లు, ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ చాలా చాలా థాంక్స్. ఇక నేను మాట్లాడటానికి ఏమీ లేదు.. అందరూ ఈ సక్సెస్ గురించి ఎంతో చెప్పారు. ఈ సినిమా నాకు విపరీతమైన సాటిస్ఫాక్షన్ ఇచ్చింది. ఎంతో రెస్పెక్ట్ తెచ్చి పెట్టింది. ఈ సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ వేల వేల కృతజ్ఞతలు. మమ్మల్ని శివ ఎన్నో నైట్స్ కష్టపెట్టి సూపర్ సక్సెస్ ఇచ్చారు. సినిమా సెట్స్ లో అందరం ఎంతో సరదాగా ఎంజాయ్ చేశాము. కోట శ్రీనివాసరావు బాబాయ్ అంత టాలెంట్ ఉన్న నటుడు అజయ్ ఘోష్. ఏ క్యారెక్టర్ అయినా చేయగలడు. సాయి అన్న, ప్రియా భవాని మీరు సూపర్ అంతే. చాలా మంది నాకు ఫోన్స్ చేస్తూ ఒక్కో సీన్ గురించి వాళ్ళ రియాక్షన్స్ చెబుతుంటే నా ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సినిమాతో నాకు ఇంత రెస్పెక్ట్ వచ్చింది అంటే ఆ క్రెడిట్ మొత్తం నివ నిర్వాణకే. యాక్టర్ గా నేను ఇప్పుడు చాలా గర్వంగా ఫీల్ అవుతున్నా. ఇరుముడి అంటే శివ, శివ అంటే శివ నిర్వాణ. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్” అన్నారు.రైటర్, ప్రొడ్యూసర్ బీవీఎస్ రవి మాట్లాడుతూ.. ”ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. శివ నిర్వాణ న్యూ ఏజ్ ఫిలిం మేకర్. ఈ సినిమా ఓకే చేసిన తర్వాత రవితేజకు కాల్ చేసి ఈ సినిమా సూపర్ సక్సెస్ అవుతుందని చెప్పా. అప్పటిదాకా నాకు ఇరుముడి అనే టైటిల్ తెలియదు, ఇది అయ్యప్ప సినిమా అని కూడా తెలియదు కానీ నాకు ఒక్కటే నమ్మకం శివ నిర్వాణ టైప్ మేకింగ్. ఈ సినిమా కోసం రవితేజ ఎంతో కష్టపడ్డారు. ఆయన లాగా ఐక్యూ ఉన్న హీరోలు చాలా అరుదు. డైరెక్టర్ ని నమ్మిన హీరోలు, కథను నమ్మిన ప్రొడ్యూసర్స్ ఉన్నంత కాలం సినిమాలు హిట్ అవుతూనే ఉంటాయి. తెలుగు సినిమా గతిని మార్చేసిన ఘనత మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలదే. ఇరుముడి సినిమాలో నటులు లేరు క్యారెక్టర్స్ ఉన్నాయి. సాయి కుమార్ అయితే గురు స్వామిగా ఓ మార్క్ క్రియేట్ చేశారు. ఆయన తప్ప ఈ సినిమా ఎవ్వరూ చేయలేరేమో. మంచి సినిమా చేస్తే నిజాయితీగా డబ్బులొస్తాయని నిరూపించింది ఇరుముడి. జీవీ ప్రకాష్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రధాన బలం” అన్నారు.రైటర్ కోన వెంకట్ మాట్లాడుతూ.. ”ఇరుముడి కథ మొదట విన్నది నేనే. అందుకే ఈ సినిమాకు ఫస్ట్ ప్రేక్షకుడిని నేనే. నేను కథ వినలు రవి గారికి, నవీన్ గారికి చెప్పా. ఈ సినిమాలోని పాత్రకు రవితేజ కాకుండా ఇంకే హీరో సూట్ కాడు అని శివ నిర్వాణకు చెప్పాను. కథను ఎలా

## డీసీ’కి100 కోట్ల కలెక్షన్లు.. లోకేశ్ కనగరాజ్, అనిరుధ్‌లకు ఖరీదైన గిఫ్ట్స్ ఇచ్చిన నిర్మాత.



. వీడియో

ఖైదీ, మాస్టర్, లియో, కూలీ వంటి బ్లాక్ బస్టర్ సినిమాలను తెరకెక్కించి స్టార్ డైరెక్టర్ గా పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకున్నాడు లోకేశ్ కనగరాజ్. అయితే లోకేశ్ లో మంచి నటుడు కూడా ఉన్నాడు. గతంలో తాను తెరకెక్కించిన పలు సినిమాల్లో క్యామియో రోల్స్ చేసి యాక్టర్ గానూ ఆకట్టుకున్నాడు లోకేశ్. అయితే ఇప్పుడు డీసీ సినిమాతో పూర్తి స్థాయి హీరోగా మారిపోయాడు లోకేశ్. రా అండ్ రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 07న తెలుగు, తమిళం భాషల్లో రిలీజై సంచలన విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఈ సినిమాకు సుమారు 100 కోట్లకు పైగా వసూళ్లు వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. కాగా డీసీ సినిమాకు అరుణ్ మాథేశ్వర్ దర్శకత్వం వహించారు. అలాగే ప్రముఖ తమిళ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ ఈ సినిమాను నిర్మించింది. ఈ క్రమంలో ‘డీసీ’ బ్లాక్‌బస్టర్ విజయంతో నిర్మాత కళానిధి మారన్ చాలా సంతోషంలో మునిగితేలుతున్నారు. ఈ సందర్భంగా ఆయన దర్శకుడు లోకేశ్ కనగరాజ్, సంగీత దర్శకుడు అనిరుధ్, దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్‌లను అభినందించారు. అంతేకాదు వీరికి సరికొత్త బీఎండబ్ల్యూ కార్లను బహుమతిగా అందించి సర్‌ప్రైజ్ చేశారు. ఈ మేరకు కార్ల తాళాలను స్వయంగా అందజేసి తన సంతోషాన్ని పంచుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది.ఇక డీసీ సినిమా విషయానికి వస్తే ఇదొక రా అండ రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్.. వామికా గబ్బి, సంజనా కృష్ణమూర్తి హీరోయిన్లు గా నటించారు. అలాగే తలైవాసల్ విజయ్, అవినాష్ రఘు దేవన్, కస్తూరి రాజా, బాలాజీ దేవీ ప్రసాద్, శ్రీకృష్ణ దయాల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. రాక్ స్టార్ అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. కాగా థియేటర్లలో సంచలన విజయం సాధించిన డీసీ సినిమా ఇప్పుడు ఓటీటీలోనూ అదరగొడుతోంది. సెప్టెంబర్ 04 నుంచి సన్ నెక్ట్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కు వచ్చిన ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్స్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది.

## హీరోగా ఎంట్రీ ఇవ్వనున్న నందమూరి మోక్షజ్ఞ తేజ.. మెగాస్టార్ డైరెక్టర్‌తో మూవీ



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ తేజ తెలుగు చిత్రసీమలో తన తొలి అడుగు వేయడానికి సిద్ధమయ్యారు. మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న డెబ్యూ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. నందమూరి కుటుంబానికి, అభిమానులకు ఇది మరో గొప్ప అధ్యాయానికి నాంది పలకనుంది. తన డెబ్యూ కోసం సరైన కథను ఎంచుకునేందుకు మోక్షజ్ఞ కావాల్సిన సమయం తీసుకున్నారు. పలు కథలను విన్న తర్వాత తనకు నచ్చిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం ‘విశ్వంభర’ చేస్తున్న దర్శకుడు వశిష్ఠ ఈ కథను సిద్ధం చేశారు.ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందులోనూ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించనుండటంతో సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. చిత్ర బృందం బాలకృష్ణ, మోక్షజ్ఞలను కలుసుకుని, యంగ్ లయన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కొన్ని స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ స్టిల్స్ మోక్షజ్ఞ స్టైలిష్‌గా, ఫిట్‌గా, చాలా హ్యాండ్సమ్ కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు మోక్షజ్ఞ ఇప్పటికే ఇంటెన్స్ గా ప్రిపేర్ అయ్యారు. కమర్షియల్ హీరోకు అన్ని అంశాల్లో శిక్షణ




## సర్దార్ 2 మూవీ రివ్యూ.. సీక్వెల్‌తో కార్తి మెప్పించారా

తన తండ్రి సర్దార్ (కార్తీ) ఇక లేడని నమ్మిన విజయ్ (కార్తీ).. తన ఉద్యోగంపై పూర్తిగా దృష్టి పెడతాడు. ‘రా’ ఏజెంట్‌గా పనిచేసే విజయ్‌పై ఉన్నతాధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకుని, పెద్దగా గుర్తింపు లేని చోట పనిష్మెంట్ పోస్టింగ్ ఇస్తారు. అయినా నిరాశపడకుండా అక్కడ తన సత్తా నిరూపించుకుని తిరిగి మంచి హోదా దక్కించుకోవాలని అతను పోరాడుతుంటాడు. అయితే ఓ ఏజెంట్ ఆచూకీ కనిపెట్టే ప్రయత్నంలో విజయ్ మళ్లీ ‘రా’ ఉన్నతాధికారుల ఎదుట విచారణ ఎదుర్కోవాల్సి వస్తుంది. కానీ ఈ దర్యాప్తులో అతనికి ఎన్నో షాకింగ్ నిజాలు బయటపడతాయి. ముఖ్యంగా బ్లాక్ డాగర్ సూర్య తన గ్యాంగ్‌తో కలిసి ఒక భారీ కుట్రకు తెరలేపాడని గ్రహించి, వాళ్ళ ప్లాన్ ఏంటో కనిపెట్టే పనిలో పడతాడు. ఆ ప్రయాణంలోనే తన తండ్రి సర్దార్‌కి సంబంధించిన పలు సంచలన విషయాలు కూడా విజయ్‌కు తెలుస్తాయి. ఇంతకీ ఈ ‘బ్లాక్ డాగర్’ ఎవరు? అతను ‘రా’ ఏజెంట్లను ఎందుకు టార్గెట్ చేస్తున్నాడు? విజయ్ ఈ ప్రమాదకరమైన మిషన్‌ను ఎలా అడ్డుకున్నాడు? అసలు ‘మిషన్ డోకు’ వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం తెలియాలంటే సినిమాను వెండితెరపై చూడాల్సిందే.

కథనం:సర్దార్ సినిమా సూపర్ హిట్ కావడంతో.. అవే అంచనాలు సీక్వెల్ మీద కూడా ఉన్నాయి. అందుకే దర్శకుడు మిత్రన్ అసలు కథను ఎక్కడా పక్కదారి పట్టించకుండా సూటిగా పాయింట్‌లోకి తీసుకెళ్లడం సినిమాకు పెద్ద ప్లస్. ఏజెంట్ వాల్రస్ అన్వేషణతో మొదలై ‘మిషన్ డోకు’ వైపు వెళ్లే ఫస్ట్ హాఫ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని రేకెత్తిస్తుంది. అయితే కొన్ని యాక్షన్ సీన్స్, ముఖ్యంగా జపాన్ నేపథ్యంలో విమానాల్లోంచి దూకుతూ గాలిలో చేసే విన్యాసాలు లాజిక్‌కు కాస్త దూరంగా అనిపించినా.. వాటిని చాలా భారీ స్థాయిలో తెరకెక్కించే ప్రయత్నం చేశారు. ఫస్టాఫ్ అంతా హైప్ పెంచడానికి రాసుకున్నాడు. ఓ మిషన్ చుట్టూ తిరగడం, అదేంటని చెప్పకుండా సస్పెన్స్ మెయింటేన్ చేస్తూ ఇంటర్వెల్ వరకు తీసుకొచ్చాడు దర్శకుడు. ముఖ్యంగా స్పై థ్రిల్లర్‌కు కావాల్సిన అంశాలన్నీ బాగానే రాసుకున్నా కూడా వాటిని సరిగ్గా స్క్రీన్ మీదకు తీసుకురావడంలో అంతగా ఆకట్టుకోలేదు దర్శకుడు మిత్రన్. సర్దార్‌లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్ నుంచి కలిగే నష్టాల గురించి చెప్పినట్లే.. ఇందులో కృత్రిమ మాంసాహారం, శరీరానికి మందులు విపరీతం అలవాటు చేస్తున్న విధానం గురించి చూపించారు. అయితే ఫస్ట్ పార్ట్ చూసి చాలా ఏళ్లవడంతో కాస్త కన్ఫ్యూజన్స్ కూడా వస్తుంటాయి. మొదటి భాగానికి లింక్ పెడుతూ రాసుకున్న సన్నివేశాలు మళ్లీ గుర్తు చేసుకోవడం కష్టం. ఫస్టాఫ్ వరకు బాగానే అనిపించినా.. సెకండాఫ్‌లో మాత్రం బాగా స్లో అయిపోయింది కథనం. ఒక పజిల్ గేమ్ లాగా సాగుతుంది. విలన్


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.